నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

ములుగు
జయశంకర్ భూపాలపల్లి

శుక్రవారం 1 డిసెంబర్ 2023
FRIDAY, DECEMBER 1, 2023

MULUGU
JAYASHANKAR BHUPALPALLY

పేజీలు : 8
PAGES




ములుగులోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ఎన్నికల సామగ్రితో వస్తున్న పోలింగ్ ఆఫీసర్లు



భూపాలపల్లి మండలం గొర్లవీడులో మొదటిసారి ఓటు హక్కును వినియోగించుకున్న యువతి



కాటారంలో ఓటు వేసేందుకు పోలింగ్ కేంద్రం వద్ద బారులు తీరిన ప్రజలు

# పోలింగ్ ప్రశాంతం

## జిల్లాలో ఓటెత్తిన ప్రజలు



వృద్ధురాలిని వీల్‌చైర్‌లో పోలింగ్ కేంద్రానికి తీసుకొస్తున్న సిబ్బంది

- భూపాలపల్లిలో 78.54 శాతం, ములుగులో 75.12 శాతం
- ఉదయం 7 నుంచే పోలింగ్ కేంద్రాల వద్ద బారులు
- జయశంకర్ జిల్లాలో ఐదు, ములుగుజిల్లాలో నాలుగు గంటలలోపు వచ్చిన వారికి అవకాశం
- రాత్రి దాకా కొనసాగిన పోలింగ్ ప్రక్రియ
- ఓటు హక్కు వినియోగించుకున్న ప్రజాప్రతినిధులు, అధికారులు
- రెండు నియోజకవర్గాల పరిధిలో 620 పోలింగ్ కేంద్రాలు
- భారీ బందోబస్తు ఏర్పాటు చేసిన పోలీసులు

అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియ జిల్లాలో గురువారం ప్రశాంతంగా ముగిసింది. ప్రజలు స్వేచ్ఛగా పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి ఓటువేసేలా అధికార యంత్రాంగం సకల ఏర్పాట్లు చేసింది. ఉదయం ఏడు గంటలకు ప్రారంభమైన పోలింగ్ ప్రక్రియ రాత్రి దాకా కొనసాగింది. జయశంకర్ జిల్లాలో సాయంత్రం ఐదు, ములుగు జిల్లాలో నాలుగు గంటల్లోగా పోలింగ్ కేంద్రాలకు వచ్చిన వారికి రాత్రి వరకు ఓటు వేసే అవకాశం కల్పించారు. ఉదయం నుంచే పోలింగ్ కేంద్రాల వద్ద జనం బారులు తీరారు. ములుగు నియోజకవర్గంలో 75.12 శాతం, భూపాలపల్లి నియోజకవర్గంలో 78.54 శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు. రెండు నియోజకవర్గాల పరిధిలో 620 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా, 3,184 మంది ఎన్నికల సిబ్బంది విధులు నిర్వర్తించారు.

- ములుగు/ జయశంకర్ భూపాలపల్లి, నవంబర్ 30 (నమస్తే తెలంగాణ)



వెంకటాపూర్ మండలంలో ఓటు వేసేందుకు వచ్చిన ప్రజలు

- లోపలి పేజీల్లో